بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 02.06.2023 (Telugu)**

# బదర్ యుద్ధము గురించి మహా ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్రలోని విశ్వాసభరిత పలు సంఘటనల ప్రస్తావన

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 02.02.2023 తేదీన - మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, లండన్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

أَشۡهَدُ أَنۡ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحۡدَهٗ لَا شَرِيۡكَ لَهٗ وَأَشۡهَدُ أَنَّ مُحَمَّدًا عَبۡدُهٗ وَرَسُوۡلُهٗ أَمَّا بَعۡدُ فَأَعُوۡذُ بِاللّٰهِ مِنَ الشَّيۡطٰنِ الرَّجِيۡمِ۔
بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ۔ اَلۡحَمۡدُ لِلّٰهِ رَبِّ الۡعٰلَمِيۡنَ۔ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ۔ مٰلِكِ يَوۡمِ الدِّيۡنِ۔ إِيَّاكَ نَعۡبُدُ وَإِيَّاكَ نَسۡتَعِيۡنُ۔ اِهۡدِنَا الصِّرَاطَ الۡمُسۡتَقِيۡمَ۔ صِرَاطَ الَّذِيۡنَ أَنۡعَمۡتَ عَلَيۡهِمۡ ۙ غَيۡرِ الۡمَغۡضُوۡبِ عَلَيۡهِمۡ وَلَا الضَّآلِّيۡنَ۔

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించిరి. బద్రీ అనుచరుల జీవిత చరిత్ర, త్యాగముల గురించి నేను వరుసగా కొన్ని ఖుత్బాలు ప్రసంగించిన విషయము విధితమే. అనేక మంది తమ కోరికను వెల్లడిస్తు నాకిట్లు వ్రాశారు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర ప్రస్తావించనిచో కొంత కొరత కలిగినట్లు అనిపిస్తుంది. ఎందుకనగా వారు సల్లం నిజమైన కేంద్ర బిందువుగా ఉండిరి. వారి చుట్టు తిరుగుతు, వారిని అనుసరిస్తు అనుచరులు ఇంతటి గొప్ప గొప్ప సాటిలేని త్యాగములు సమర్పించారు, క్రొత్త క్రొత్త పద్ధతులను నేర్చుకున్నారు. దైవ ఏకత్వమును వ్యాపింపజేయుటకు, తాము స్వయంగా అందుకు ఆదర్శంగా ఉండుటకు ఎంతటి ప్రామాణములను నెలకొల్పిరనగా వారు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర శక్తి, అల్లాహ్ తఆలా ప్రత్యేక ప్రియులుగా మారినారని రుజువయ్యేను. కావున వారి సల్లం జీవిత చరిత్ర తప్పక ప్రస్తావించవలెను.

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్రలోని వివిధ కోణములపై గత కొంత కాలములో ఖుత్బాలు ఇవ్వబడినవి. కాని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్రను పరిమితం చేయలేము. ఒక్కొక్క గుణమే ఎంత విస్తృతంగా ఉందనగా అనేక ఖుత్బాలలో సైతం ప్రస్తావించలేము. ఈ జీవిత చరిత్ర అప్పుడప్పుడు ప్రస్తావించబడును. ఇన్‌షాఅల్లాహ్. వాస్తవానికి ప్రతి ఖుత్బాలో, ప్రసంగములో ఏదేని ఒక కోనము ఏదో ఒక రకంగా ప్రస్తావించబడుతూనే ఉంటుంది. ఎందుకనగా ఇదే మన జీవిత కేంద్ర బిందువు. లేనిచో మన ధర్మము, విశ్వాసము పూర్తి కానే కాదు. అల్లాహ్ తఆలా పంపిన శాసనమును కూడ ఆచరించలేము. ఏది ఏమైనప్పటికి ఇప్పుడు నేను బదర్ యుద్ధము గురించి వారి సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్రలోని కొన్ని సంఘటనలను ప్రవేశపెట్ట బోతున్నాను. ఈ పరంపర మున్ముందు కొన్ని ఖుత్బాలలో కూడ కొనసాగును.

వారి సల్లల్లాహు అలైహి వసల్లం ఆదర్శమే నిరుపమాణ త్యాగములు సమర్పించుటకు అనుచరులకు ఆసక్తి కలిగించెను. ఈ ఆసక్తి కలిగించి వారిని యుద్ధ వీరులు, అమరులు, అల్లాహ్ తఆలా ప్రియులు, అల్లాహ్ తఆలా ప్రీతిపాత్రులలో చేర్చెను. ఈ ఉదాహరణలను మనము మన జీవితములలో చూశాము. కావున ఈ యుద్ధము గురించి వారి సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్రను ప్రస్తావించుట కూడ

అనివార్యమే. యుద్ధ సంఘటనలను ప్రస్తావించక ముందు యుద్ధమునకు గల కారణాలను కూడ ప్రస్తావించుట ముఖ్యమే. అందుకే నేను కొంత మేరకు ఈ యుద్ధ నేపథ్యమును ప్రస్తావింతును. ఈ నేపథ్యములో కూడ వారి సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర, వారందించిన అందమైన బోధనపు వివిధ కోణములు స్పష్టమగును.

బదర్ యుద్ధపు కారణాలను వివరిస్తు హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు రజియల్లాహు తఆలా అన్‌హు "సీరత్ ఖాతమున్నబియ్యీన్"లో ఇట్లు వ్రాసిరి. మక్కా అవిశ్వాసులు ఇస్లాం, ముస్లిములకు విరుద్ధంగా అవలంభించిన పద్ధతి, కుట్రల వలన కాలము, ప్రాంతమునకు అతీతంగా రెండు జాతులలో యుద్ధము జరుగుటకు సరిపడు కారణాలు గలవు. దూషణలు, కించపరచు, అవమానించు వ్యవహారముతో పాటు ముస్లిములను ఏకైక దేవుని ప్రార్థన, దైవ ఏకత్వ ప్రకటనను బలవంతంగా అడ్డుకొనిరి. వారిని దండించారు, వారి ధనమును దోచుకున్నారు, వారిలోని కొందరిని హత్య చేశారు, వారి స్త్రీలు మాన భంగానికి గురైనారు. కొందరు ముస్లిములు ఎబిసీనియా వైపు వలస వెళ్లిపోగా ముస్లిములను తిరిగి తీసుకొని రావడానికి నజాశీ ఆస్థానము వరకు వారిని వెంబడించిరి. ముస్లిముల నాయకుడు అనగా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అన్ని రకాలుగా బాధలకు గురిచేయబడిరి, తాయిఫ్‌లో రాళ్లతో కొట్టబడిరి. తుదకు మక్కా పార్లమెంటులో నాయకులందరి ఏకాభిప్రాయముతో ముహమ్మద్ (దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం)ను హత్య చేయుటకు తీర్మానము చేయబడెను. ఈ హత్య తీర్పును ఆచరించుట కు మక్కా నవయువకులు రాత్రి పూట దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇంటిపై దాడి చేయుటకు సన్నద్ధమైరి. కాని అల్లాహ్ తఆలా కరుణించెను, తద్వారా వారు సురక్షితంగా వుండిరి. ప్రాణమును రక్షించుకొని సౌర్ గుహలో తల దాచుకొనిరి. ఈ ప్రణాళికలన్ని, హత్యా తీర్మానములన్నియు మక్కా అవిశ్వాసుల తరపున యుద్ధ ప్రకటన కాదా? ఖురైషీల ఈ దౌర్జన్యములు ముస్లిముల తరపున ఆత్మ రక్షణ యుద్ధమునకు పునాది పడుటకు సరిపోవా? ప్రపంచములోని పౌరుషం గల ఏదేని జాతి ఇటువంటి పరిస్థితులు ఎదురైనను అవిశ్వాసులు ముస్లిములకు ఇచ్చిన ఇటువంటి సవాలును స్వీకరించకుండా ఉండ గలదా? నిశ్చయముగా ముస్లిముల బదులు మరే జాతి ఉన్నను ఇంతకంటే చాలా ముందే అవిశ్వాసులకు వ్యతిరేకంగా యుద్ధమునకు ముందడుగు వేసేది. కాని ముస్లిములకు వారి నాయకుడు, యజమాని అయిన దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా యుద్ధమునకు ఆదేశము లభించలేదు.

మక్కాలో కొందరు అనుచరులు అవిశ్వాసుల హింసలకు ప్రతిస్పందనకు అనుమతి కోరగా వారు సల్లం తిరస్కరించి విస్మరణ ఆదేశము మాత్రమే నాకు లభించినదని సమాధానమిచ్చిరి.

ఇదే విధంగా హింసను భరిస్తు, భరిస్తు ఒక సుదీర్ఘ కాలము గడిచి పోయినది. ముస్లిములు మక్కా నుండి వెళ్లిపోవలసి వచ్చింది. అప్పుడు రక్షణాత్మక యుద్ధమునకు ముస్లిములకు అల్లాహ్ తఆలా అనుమతించాడు. కావున దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వలస పోవుట ఖురైషీల సవాలును స్వీకరించుటకు గుర్తుగా భావించవచ్చును. ఇందులో దేవుని తరపున యుద్ధ ప్రకటన రహస్య సంజ్ఞ దాగి ఉన్నది. దీనిని ముస్లిములు, అవిశ్వాసులు ఇరువురు పసిగట్టిరి. విచారమేమనగా క్రూరులైన ఖురైషీలు ఈ రహస్య సంజ్ఞను అర్థము చేసుకోలేక పోయిరి. ఇప్పటికి అవిశ్వాసులు తప్పుకొని, ధర్మము

విషయములో బలవంతమును విడిచిపెట్టి, ముస్లిములను శాంతియుత జీవితము గడుపుటకు వదిలిపెట్టినచో నిశ్చయముగా వారు కూడ క్షమించబడెడివారు. కాని దైవ నిర్ణయ రాతలు పూర్తి కావలసి ఉండెను. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వలస మండుతున్న అగ్నిపై నూనె పోసినట్లు అయ్యెను. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వలస వెళ్లిన తర్వాత అవిశ్వాసులు చేసిన మొట్టమొదటి పని ఏమనగా వారు సల్లంను అవిశ్వాసులు వెంబడించి, సౌర్ గుహ ముఖద్వారము వరకు చేరుకొనిరి. ఈ సందర్భమున అల్లాహ్ తఆలా వారికి ప్రత్యేక సహకారమందించి, ఖురైషీల కళ్లపై తెర కప్పెను. అయిన ను ఖురైషీలు తప్పుకోలేదు. వారి సల్లల్లాహు అలైహి వసల్లంను పట్టుకొని వచ్చుటకు వంద ఒంటెల బహుమానమును ప్రకటించిరి. కనుక పాతిక నవయువకులు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను అన్వేషించుటకు బయలు దేరిరి. సారాంశమేమనగా ఈ కుట్రలో కూడ ఖురైషీలు విఫలమైరి.

ఇదే విధంగా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు వలస వెళ్లినప్పుడు మక్కా ఖురైషీలు మదీనా నాయకుడు అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సలూల్, అతని సహచరులను బెదిస్తు ఇట్లు ఒక ఉత్తరము వ్రాసిరి. మీరు మా సహచరునికి ఆశ్రయమిచ్చారు. మేము దైవ ప్రమాణము చేస్తూ ఇట్లు తెలుపుతున్నాము. మీరు ఇతనితో యుద్ధము చేయండి లేదా అతనిని అక్కడి నుండి బహిష్కరించండి. లేనిచో మేమందరము కలిసి మీపై దాడి చేస్తాము, మీలోని వీరులను హతమారుస్తాము, మీ స్త్రీలను వశపరచుకుటాము. ఈ ఉత్తరము ఆబ్దుల్లాహ్ బిన్ ఉబై, అతని అన్యారాధ సహచరులకు అందినప్పుడు వారు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో యుద్ధము చేయుటకు సమయాత్తమైరి. వారి సల్లంకు ఈ వార్త అందినప్పుడు వారు సల్లం మదీనా పౌరులను కలిసి, వారికి నచ్చ చెప్పి, వారిని నిలువరించిరి.

ఇదే విధంగా మక్కా ఖురైషీలు ఎంతో క్రమబద్ధంగా అరబ్‌లోని ఇతర తెగలను ముస్లిములకు వ్యతిరేకంగా రెచ్చగొట్టి, యుద్ధమునకు ప్రేరేపించిరి. దీని ఫలితంగా అరబ్‌లోని తెగలన్నియు మదీనా వాసుల శత్రువులుగా మారెను. మదీనా చుట్టు ప్రక్కల రగుతులున్న అగ్ని వాతావరణము ఏర్పడెను.

స్వయంగా మదీనాలో ఎటువంటి పరిస్థితి ఏర్పడెననగా ఇప్పటికి ఔస్, ఖజ్రజ్‌లోని అధిక శాతం ప్రజలు అన్యారాధనను పాటిస్తుండిరి. వారు బాహ్యరూపంలో తమ బంధువులకు తోడుగా ఉం డిరి. కాని ఇటువంటి పరిస్థితులలో ఒక అన్యారాధకున్ని ఎలా నమ్మవచ్చును. రెండవ స్థానములో తెరచాటున ఇస్లాంకు శత్రువులైన దాంబికులుండిరి. మూడవ స్థానములో యూదులుండిరి. వారితో ఒప్పందము కుదిరెను. కాని ఆ యూదులు ఆ ఒప్పందమునకు ప్రాముఖ్యత ఇచ్చేవారు కాదు. సారాంశమే మనగా మదీనా లోపలి వాతావరణము సైతం ముస్లిములకు విరుద్ధంగా ఒక రహస్య పేలుడు పదార్థము కంటే తక్కువ లేకుండెను. అరబ్ తెగల ఒక చిన్న నిప్పు రవ్వ మదీనా ముస్లిములను భసము చేయుటకు సరిపోవునంతగా ఉండెను. ఇంతకంటే నాజూకైన సమయము ఇంతకు ముందెన్నడు రాలేదు. ఇటువంటి సమయములో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంపై దైవవాణి అవతరించెను. అందులో ఖడ్గముతో యుద్ధము చేయుటకు అనుమతి ప్రసాదించబడెను. ఖడ్గముతో యుద్ధము చేయుటకు మొట్ట మొదటి సూక్తి హిజ్రి రెండవ సంవత్సరం 12వ తేదీన అవతరించెను. అప్పుడు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు చేరుకొని సుమారు ఒక సంవత్సరం గడిచి పోయెను. హుజూరె అన్వర్ ఇట్లనిరి.

ఇది హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ (రజి) పరిశోధన. కొందరి దృష్టిలో ఈ సూక్తి వలస తర్వాత వెంటనే అవతరించెను. ఎందుకనగా వలస తర్వాత తక్షణమే మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మక్కా అవిశ్వాసుల కొన్ని బృందములను నిలువరించుటకు సాయుధ బృందములను పంపిరి.

హజ్ అధ్యాయములోని రెండు సూక్తులలో మొదటి సారి ఖడ్గముతో యుద్ధము చేయుటకు అనుమతి లభించెను. అల్లాహ్ తఆలా వీటిలో ఇట్లు నుడివెను. (అకారణముగా) యుద్ధమునకు గురి చేయబడువారికి కూడ (యుద్ధము చేయుటకు) అనుమతించబడుచున్నది. ఎందుకనగా వారికి అన్యాయము జరిగినది. అల్లాహ్ సహాయమునకు శక్తిమంతుడు. సరియగు కారణము లేనిదే. కేవలము అల్లాహ్ మా ప్రభువు అనినంత మాత్రమున గృహముల నుండి వెడల గొట్టబడిన (వారే వీరు). ఈ (అవిశ్వాసుల)లో నుండి కొందరిని కొందరి ద్వారా అల్లాహ్ ఆపకుండ వుండినచో చర్చీలు, యూదుల ప్రార్థనా మందిరములు, అల్లాహ్‌ను అధికముగా స్తుతించు మస్జిద్‌లు నాశనమొనర్చబడి వుండెడివి.

జిహాద్ విధించబడిన తర్వాత మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అవిశ్వాసుల దాడి నుండి ముస్లిములను రక్షించుటకు ప్రాథమికంగా నాలుగు ప్రణాళికలను అవలంభించిరి. (1) వారు సల్లం స్వయంగా పర్యటించి మదీనా చుట్టు ఉన్న జాతులతో ఒప్పందము కుదుర్చుకొనిరి. (2) వారు సల్లం చిన్ని చిన్న సమాచార బృందములను మదీనా చుట్టు ప్రక్కలకు పంపడం ప్రారంభించిరి. (3) ఈ బృందములను పంపడంతో బలహీన ముస్లిములు మదీనాకు చేరుకొని ముస్లిములతో కలిసి పోయే అవకాశము పొందిరి. (4) మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మక్కా నుండి సిరియాకు వెళ్లి వస్తూ మదీనా సమీపము నుండి వెళ్తున్న అవిశ్వాసుల బృందములను నిలువరించుటకు ప్రయత్నములు ప్రారంభించిరి.

ఈ పరంపర ఇంకా కొనసాగునని హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ తెలిపి ఈ క్రింది నలుగురు మృతుల సద్గుణములను ప్రస్తావించి వారి జనాజ నమాజ్ చదివింతునని ప్రకటించిరి.(1) గౌ॥ ఖ్వాజా మునీరుద్దీన్ ఖమర్ గారు ఆఫ్ యు.కె. వీరి జనాజ ప్రత్యక్షముగా చదివించ బడెను. (2) గౌ॥ డా॥ మిర్జా ముబష్షిర్ అహ్మద్ గారు. వీరు హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) (పోతా) మనుమలు, డా॥ మిర్జా మునవ్వర్ అహ్మద్ గారి కుమారులు. వీరు హజ్రత్ నవాబ్ ముబారక బేగం (రజి) గారి (నవాసా) మనుమలు కూడ. (3) గౌ॥ సయ్యదహ్ అమ్తుల్ బాసిత్ గారు భర్త సయ్యద్ మహ్మూద్ అహ్మద్ గారు ఆఫ్ ఇస్లామాబాద్ పాకిస్తాన్ (4) గౌ॥ షరీఫ్ అహ్మద్ బందేష గారు ఆఫ్ అధ్వాలీ జిల్లా ఫైసలాబాద్. వీరందరి క్షమాపణ,స్థాయి అంతస్తుల పెరుగుదలకు హుజూర్ దుఆ చేసిరి.

اَلْحَمْدُ لِلّٰهِ نَحْمَدُهٗ وَنَسْتَعِيْنُهٗ وَنَسْتَغْفِرُهٗ وَنُؤْمِنُ بِهٖ وَنَتَوَكَّلُ عَلَيْهِ وَنَعُوْذُ بِاللّٰهِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ

اَعْمَالِنَا مَنْ يَّهْدِهِ اللّٰهُ فَلَا مُضِلَّ لَهٗ وَمَنْ يُّضْلِلْهُ فَلَا هَادِيَ لَهٗ وَنَشْهَدُ اَنْ لَّا اِلٰهَ اِلَّا اللّٰهُ وَنَشْهَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

عِبَادَ اللّٰهِ رَحِمَكُمُ اللّٰهُ اِنَّ اللّٰهَ يَأْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِيْتَآءِ ذِي الْقُرْبٰى وَيَنْهٰى عَنِ الْفَحْشَآءِ وَالْمُنْكَرِ وَالْبَغْيِ يَعِظُكُمْ

لَعَلَّكُمْ تَذَكَّرُوْنَ اُذْكُرُوا اللّٰهَ يَذْكُرْكُمْ وَادْعُوْهُ يَسْتَجِبْ لَكُمْ وَلَذِكْرُ اللّٰهِ اَكْبَرُ۔

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*